ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 13
సంచిక : 249
పేజీలు : 5 వెల రూ. 2/-
శనివారం
27 డిసెంబర్ 2025
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com



## యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట :
సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ శుక్రవారం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా టెంపుల్ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే గణేష్ కు ఆలయం మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.



## మన్మోహన్ సింగ్‌కు సిఎం రేవంత్ నివాళి

ఏఎం న్యూస్, హైదరాబాద్,డిసెంబర్ 26:
మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మొదటి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఘనంగా నివాళి అర్పించారు. మన్మోహన్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జూబ్లీ హిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి సిఎం తదితరులు నివాళులు అర్పించారు. ఈ క్రయక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డిలు ఉన్నారు.

# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

- కనీవినీ ఎరుగని రీతిలో సమ్మక్క సారలమ్మమహా జాతర
- శాశ్వతంగా 200 ఏళ్ళు నిలిచేలా గద్దెల పునర్నిర్మాణం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి..
- ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట..
- ప్రతి నిర్మాణంలో సంస్కృతికి ప్రతిబింబించేలా చర్యలు..
- సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ఆమోదంతోనే ముందుకెళ్తున్నాం..
- పనులు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నాం
- 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంధాల్లోని విశేషాలకు శిల్ప రూపం..

అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



2 లో

# రేవంత్ మెరిట్ కోటా సిఎం

- కెటిఆర్ మేనేజ్‌మెంట్ కోటా మంత్రి
- కెసిఆర్ పిట్టకథలు చెప్పి రాష్ట్రాన్ని దోచాడు
- కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌లో ప్రజలు బుద్ధి చెప్పారు
- కెటిఆర్ ఇకనైనా విమర్శలు మాని నిర్మాణాత్మకంగా పనిచేయాలి
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా

2 లో



## ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

- ఢిల్లీ నాయకత్వం పిలుపుకోసం ఎదురు చూస్తున్నా..
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



2 లో

## మా అయ్య మొగోడు..

# తెలంగాణ తెచ్చిన మొనగాడు

- మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటా
- రేవంత్ రెడ్డి చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు..
- దమ్ముంటే ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ నేర్చుకో
- ఢిల్లీకి సంచులు మోసి పదవి కాపాడుకోవడం కాదు..
- ఇచ్చిన హామీలను అమలు చేసి చూపాలి
- బిఆర్ఎస్‌లో ఉంటే ఆరికెపూడి ఎక్కడికి పోయినట్లు
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్

2 లో



# ప్రపంచ చరిత్రలోనే ఒక మైలురాయి..

ఏఎం న్యూస్, ములుగు,డిసెంబర్ 26:

ప్రపంచ చరిత్రలోనే సమ్మక్క సారలమ్మ మహా జాతర నిర్మాణ పనులు ఒక మైలు రాయిగా నిలిచిపోతాయనీ ,నిర్మాణ పనులు 200 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా చేపడుతున్నామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అనసూయ పేర్కొన్నారు. 4 వేల టన్నుల గ్రానైట్ పై ఆదివాసీ చరిత్ర సంస్కృతి తెలియజేసే 7,000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మ నిర్మాణం పనులు వేగవంతంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క సారలమ్మ పునర్ నిర్మాణం పనులు పరిశీలించేందుకు హైదరాబాదు నుంచి మీడియా ప్రతినిధుల బృందం వచ్చింది. సమ్మక్క సారలమ్మ చరిత్ర ,పునర్నిర్మాణ నిర్మాణ పనులు ఆదివాసీల మూలాలు జాతర చరిత్రను మీడియా బృందానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరను ఈసారి కొత్త రూపుతో.. వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే జాతరకు తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి ఎప్పుడూ కల్పించే తాత్కాలిక సౌకర్యాలతోపాటు శాశ్వత నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఎన్నడూ లేనివిధంగా రూ.251 కోట్లతో మేడారం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. ఇందులో ప్రధానంగా వనదేవతల గద్దెల విస్తరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవ నుందనీ ఈ పనులకే రూ.101 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పూజారుల సంఘం అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసు కోవడానికి సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో ఆదివాసులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్ర దాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుం దని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నా యని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరిం చామని పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమం లో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నామని భక్తులందరూ విజయవంతనికి కృషి చేయాలని సహకరించాలని కోరారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ ప్రతి నిర్మాణం చేపడుతున్నామని సంస్కృతి ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదివాసి పూజార్ల సంఘం ప్రతినిధుల ఆమోదంతోనే పునర్నిర్మాణ పనులు చేపట్టామని వివరించారు. చరిత్రలో సుమారు 250 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడకుండా పనులు చేపట్టేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని నిత్యం మంత్రుల బృందం పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేస్తూ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయని త్వరలో పూర్తికానున్నాయని. తెలిపారు గతంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మేడారం సందర్శించారని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు ఆదివాసీలు ఆలయాన్ని విస్తరించాలని కోరగా అధికారంలోకి రాగానే తప్పకుండా ఆలయాన్ని పునర్నిర్మిస్తామని మాట ఇచ్చి నేడు నిలుపుకుంటు న్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి 251 కోట్లు మంజూరు చేశారని మేడారం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని పనులను వేగవంతం చేస్తున్నారని నిత్యం నిర్మాణం పనులను సమీక్ష చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్ హాయంలో తాత్కాలిక పనుల పేరిట నిధులను ఖర్చు ఇప్పుడు అలా కాకుండా ప్రభుత్వం పక్కా పకడ్బందీ వ్యూహంతో శాశ్వతంగా నిర్మాణ పనులు చేపడుతు న్నదని చెప్పారు. చరిత్రలోనే కనివీని ఎరుగని రీతిలో ఈ దఫా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని భక్తులంతా సహ కరించాలని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నామని. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుందన్నారు. వీటి మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలుంటాయి అని వివరించారు గద్దెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పున ప్రధాన స్వాగత తోరణం ఉంటుంధని తెలిపారు. వృత్తాకారంలో ఉండే గద్దె చుట్టూ 8 స్తంభాలు, మధ్యలో వెదురు బొంగులతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. శిలలపై ఆదివాసుల సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తాళపత్రాల్లోని కోయ వంశీయుల చరిత్రను ప్రాంగణం గోడలపై చిహ్నాలుగా, బొమ్మలుగా వివరించారు. ప్రధాన స్వాగత తోరణంపై సమ్మక్క వంశీయుల చరిత్ర తెలిపే 59 బొమ్మలు చెక్కించామని పేర్కొన్నారు. దాదాపు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించి ఏడు వేల బొమ్మలుంటాయని పేర్కొన్నారు. డాక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో 250 మంది శిల్పులు పనిచేశారనీ, స్థపతులు ఈమని శివనాగిరెడ్డి, డాక్టర్ మోతీలాల్ పర్యవేక్షిస్తున్నారనీ చెప్పారు సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కు చెందిన 15 మంది విద్యార్థులు ఈ చిత్రాల రూపకల్పనలో సాయం అందించారని పేర్కొన్నారు. గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఇదివరకు ఉన్న చెట్లను దాదాపు తొలగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వనదేవతల పూజల్లో విశిష్టత కలిగిన బండారి, మర్రి, వెదురు, బూరుగ, వేప, ఇప్ప, కస్తు వంటి 12 రకాల చెట్లు, 140 రకాల ఆయుర్వేద మొక్కలు నాటనున్నామని పేర్కొన్నారు. మేడారం ఆలయంలో పునర్నిర్మాణ పనులు వేగవంతానికి మంత్రుల బృందం ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నది. పనులను పరిశీలిస్తూ అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నది. పనుల్లో పూర్తి నాణ్యత పాటించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఏది అవసరం పడిన వెంటనే తెప్పిస్తున్నారు. అధికారుల పురమయిస్తూ పనులు వేగవంతానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ప్రతి రోజు పనుల వేగవంతం పై అడిగి తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం పనులు తుది దశలో ఉన్నాయి. త్వరలో అన్ని పనులు పూర్తి అవుతాయి. మంత్రుల బృందాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అధికారులకు ఆదేశాలిస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. ఈసారి సమ్మక్క సారలమ్మ జాతరను బ్రహ్మాండంగా విజయవంతం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రుల బృందం ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, స్థపతి శివనాజిరెడ్డి, మైపథి అరుణ్ కుమార్, పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు



ఏఎం న్యూస్, హైదరాబాద్,డిసెంబర్ 26:

కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌కు సీఎం రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తాడని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు దోసల అనిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మా అయ్య మొగోడు.. తెలంగాణ తెచ్చిన మొనగాడు అని కేటీఆర్ అన్నారు. మా అయ్య పేరు బరాబర్ చెప్పుకుంటానని స్పష్టం చేశారు. నీ లెక్క సంచులు మోసుకుంటే నీ పిల్లలు చెప్పుకోరు అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలవకుండా చేసే బాధ్యత మాది అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి భాషను చూస్తే పిల్లలు నేర్చుకునే పరిస్థితి ఉందని అన్నారు. నేను గుంటూరులో చదువుకుంటే నీకేం బాధరా అని ప్రశ్నించారు. నేను హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాష నేర్చుకున్నా.... నువ్వు కూడా నేర్చుకో అని అన్నారు. నేను గుంటూరులో ఇంటర్ చదువుకున్నా.. నీ అల్లుడు ఆంధ్రోడే కదా అని ప్రశ్నించారు. ఇక చిట్టినాయుడు కాదు.. భీమవరం బుల్లోడు అని ఎద్దేవా చేశారు. పాలమూరు ? రంగారెడ్డి డీపీఆర్‌ను వెనక్కి పంపితే ఏం చేస్తున్నావని కేసీఆర్ అడిగారని తెలిపారు. 10 శాతం పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని అడిగారని పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని అడిగారు.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రేవంత్ రెడ్డికి కోపమొస్తుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలకు ముందు కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని సోనియాగాంధీ మీద రేవంత్ రెడ్డి ఒట్టువేశాడని తెలిపారు. మహిళలకు రూ.2500 ఇస్తానని ప్రియాంక గాంధీ మీద ఒట్టు వేశాడని గుర్తుచేశారు. ఇవన్నీ ఎగవేసి.. ఇప్పుడు కోటి మంది మహిళలకు కోటీశ్వర్లను చేస్తానంటున్నాడని మండిపడ్డారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలంటే బ్జడెట్ సరిపోతుందా అని ప్రశ్నించారు. బ్యాగులు మోసి జైలుకెళ్లి.. పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఢిల్లీకి సంచులు మోసి పదవులు కాపాడుకుంటున్నాడని ఆరోపించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఎక్కడపోయాయని అడిగితే నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా అంటున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే నీ లాగుల తొండలు ఇడుస్తా అంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లుపొల్లు తిడతానని స్పష్టం చేశారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఇష్టారీతిన మొరుగుతున్నాడని అన్నారు. అమ్మ గీతమ్మ రేవంత్ రెడ్డిని కట్టేయ్.. లేదంటే ఎవరినన్న కరిచేలా ఉన్నాడని విమర్శించారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రాకుండా చేస్తానని రేవంత్ రెడ్డి శపథం చేస్తున్నాడని తెలిపారు. జనవరి 1 నుంచి మహిళలకు రూ.2500 ఇస్తానని శపథం చేయాలని రేవంత్ రెడ్డికి సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే.. అనిల్ రెడ్డి పార్టీలో చేరినప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని అరికెపూడి గాంధీకి సవాలు విసిరారు. ఎమ్మెల్యే పేరులో గాంధీ మాత్రమే ఉందని.. కానీ చేసేది భూకబ్జాలు అని విమర్శించారు. అల్విన్ కాలనీలో సమావేశం పెడతామంటే ఫంక్షన్ హాలు యజమాని బెదిరించాడని తెలిపారు. హైదరాబాద్ చరిత్రలో ఎవరితో సంబంధం లేకుండా బీఆర్ఎస్‌కు జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌ను అప్పజెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 23 ఎమ్మెల్యేలను గెలిపించారని అన్నారు. హైదరాబాద్ వాసులందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని తెలిపారు. 40శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సరైన నాయకులకు అవకాశమిస్తామని కేటీఆర్ తెలిపారు. స్థానిక నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో కొట్లాడి పనులు చేయిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేటర్లు గెలిస్తే కార్పొరేషన్ నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. హైదరాబాద్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేస్తారంటా అని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను ఎన్ని ముక్కలు చేసినా ఓట్లు వేసేది ప్రజలే అని అన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు భూకబ్జాలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. మంత్రి కొడుకుపై కేసు పెట్టిన అబీబుల్లాఖాన్‌ను బదిలీ చేశారని తెలిపారు. గన్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కూతురే స్వయంగా చెప్పిందని గుర్తుచేశారు.

# ఎప్పటికైనా సొంతింటికి వెళ్లాల్సిందే

ఏఎం న్యూస్, హైదరాబాద్,డిసెంబర్ 26:

ఎమ్మెల్యే రాజాసింగ్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. ఎప్పికైనా సొంతింటికి వెళ్లక తప్పదని చెప్పారు. ఒక కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉండి, ఒక అన్నయ్య గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోతే.. ఏదో ఒక రోజు అతను ఇంటికి తిరిగి రావాల్సి ఉంటుందన్నారు. అలాగే తాను కూడా ఈ రోజు కాకపోయినా రేపైనా తన ఇంటికి తిరిగి వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. అయితే ఆ శుభ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేనంటూ దాటవేశారు. తాను బీజేపీకినిజమైన సైనికుడిని అని తెలిపారు. ఢిల్లీ లేదా రాష్ట్ర నాయకులు తనను పిలిచిన రోజున తిరిగి పార్టీలోకి వస్తానని తేల్చి చెప్పారు. ఇంతకు ముందు కూడా తాను ఇదే అభ్యర్థన చేశానని.. ఇప్పుడు కూడా అదే అభ్యర్థన చేస్తున్నానని చెప్పారు. అసెంబ్లీలో స్వేచ్ఛ కల్పించాలని, ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీకి వారి నియోజకవర్గంలో స్వేచ్ఛ ఇవ్వాలని.. అప్పుడే బీజేపీ భవిష్యత్తులో అధికారంలోకి రాగలదని రాజాసింగ్ అన్నారు. ఈరోజు కాకపోయినా రేపైనా తనకు ఢిల్లీ పెద్దల నుండి లేదా రాష్ట్ర పెద్దల నుంచి పిలుపు వస్తుందని ఖచ్చితంగా తెలుసని చెప్పారు. వారి నుంచి ఫోన్ వస్తే.. తాను ఒకటే ఒక రిక్వెస్ట్ చేస్తానని అన్నారు. తమకు పార్టీ పెద్ద నాయకులు నుంచి స్వేచ్ఛ ఇవ్వండి అని కోరతానని చెప్పారు. అలా స్వేచ్ఛ ఇచ్చిన తర్వాత.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలతో తాము ఏ విధంగా యుద్ధం చేస్తామో అంతా చూస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కొంతకాలం క్రితం బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన ఏ పార్టీలో చేరకుండా ఒంటరిగానే ఉన్నారు. అయితే ఇటీవల ఆయన తిరిగి మళ్లీ బీజేపీలో చేరతారంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఈ విషయమై ఆయన..పార్టీ అగ్రనేతలతో చేసిన చర్చలు సఫలమైనట్లు కూడా తెలుస్తోంది. నెల రోజుల్లో ఆయన కాషాయ కండువా కప్పుకోవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజాసింగ్ వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి.

## దోపిడీరహిత సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

- ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- విఎస్. బోస్, సీపీఐరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

ఏ ఎం న్యూస్ ఓయూ:

భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు - ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర సీపీఐ అది అని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ పిలుపునిచ్చారు.సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ మల్లాపూర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంటా సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి ఎగురవేశారు. అనంతరం మహిళ కార్యకర్తలు కేక్ ను కట్ చేసి నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ సముపార్జన చేసిందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు లెనినిజం,మార్క్సిజం సిద్ధాంతం - అధ్యయనం - ఆచరణ, వీరోచిత పోరాటాలు - ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు అపారమైన త్యాగాలు - అనుభవాలు, ప్రజల ఆశాకి రణంగా ఎదుగుదల సంక్షోభాల ఆటుపోట్లు విజయాలు పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం డీలాపడడం, పెరగడం - తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూ నిస్టు నైతికత ను బోధించే వర్గపోరాటల చరిత్ర అని అన్నారు. సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు సీపీఐ మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ, ఆవిర్భవించిన



పార్టీ సీపీఐ అని అన్నారు. కానీ నేడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాచరికపు విధానా లను అవలంభిస్తుందన్నారు. రాజ్యాంగంను మార్చి మనువాద భావజాలాన్ని దేశంపై రుద్దడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలోని ప్రజలందరినీ కులాలు, మతాలకు అతీతంగా సంఘటిత పర్చడానికి సీపీఐ అహర్నిశలు ప్రజలవైపు నిలుస్తుందన్నారు. అందుకే దేశంలో ప్రత్యామ్నాయం దిశగా సీపీఐ అడుగులు వేస్తున్నామన్నారు. సమ సమాజ స్థాపన,సోషలిజం స్థాపనే సీపీఐ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, లక్ష్మీ నారాయణ, నర్సింహా రావు, భిక్షపతి, కృపాకర్, నర్సింగరావు, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నేతలు గిరిబాబు, స్వప్న, నర్మద, మహేష్,అజీమ్ పాషా, సమీర్, భరత్, క్రిష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నూతన చట్టాలు కార్మిక వ్యతిరేకం

సీఐటీయూ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన

ఏ ఎం న్యూస్ ఓయూ:



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ఆర్ఈజీఏ, నూతన విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్స్, శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ కన్వీనర్ పి. గణేష్ నేతృత్వంలో కమలానగర్ సీఐటీయూ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పనిగంటలు విధించే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.మేడ్చల్ జిల్లా సీఐటీయూ మాజీ అధ్యక్షుడు కోమటి రవి మాట్లాడుతూ.. నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతి ఒప్పందం వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీవీ సత్యనారాయణ, ఉన్నికృష్ణ, వెంకట్, మణికంఠ, సంతోష్, షరీఫ్, సఫియా, శ్రీనివాస్, శ్రీనివాసరావు, దుర్గయ్య, శివన్నారాయణ, యాదగిరిరావు, కొండల్ రెడ్డి, రవిశంకర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవ..

స్వామివారి ఒక్కరోజు ఆదాయం 35 లక్షలు..

ఏ ఎం న్యూస్ యాదగిరిగుట్ట :



శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయ అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## పశువులకు నట్టల మందులు పంపిణీ

పాల్గొన్న డాక్టర్ రాకేష్ శర్మ సర్పంచ్ కొండ శ్యామల చెందు గొర్రెల మేకల కాపరుల వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్..

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



శుక్రవారం భీమారం మండలం ఖాజీపల్లె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల మేకలు పాడి పశువుల నట్టల మందు కార్యక్రమాన్ని భీమారం మండల పశువైద్యాధికారి రాకేష్ శర్మ అధ్యక్షతన ఖాజీపల్లె గ్రామంలో గొర్రెల మేకల కాపరులకు మట్టల మందుల కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొండ శ్యామల చందు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ లు పశువులకు నట్టల మందులు వేస్తున్నారు అనంతరం డాక్టర్ రాకేష్ శర్మ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గొర్రెల మేకల పశువుల కాపరులకు వరి కల్లాల దిక్కు వెళ్లకుండా వడ్లు బుక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పత్తి చేనులో మందులు కొట్టిన వైపు దిక్కు పోకుండా పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది నరసింహులు సంపతి రమేష్ కాపారులు ఎగ్గె చంద్రశేఖర్ గుట్టన్న బీరేష్ మల్లేష్ కటికల బీరేష్ పర్వతాలు దయ్యాల స్వామి జంగిటి రవితేజ రాజయ్య కోరే బాపు ఐలయ్య కొమ్ము కుమార్ వీరేష్ గణపతి ఎ తిరుపతి కిట్టయ్య నాయకులు పాల్గొన్నారు

## రేవంత్ మెరిట్ కోటా సిఎం

ఏఎం న్యూస్, హైదరాబాద్,డిసెంబర్ 26:

రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయితే... నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటిఆర్‌ను ఉద్దేశించి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండుసున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు. పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. తాను బూతులు మాట్లాడ తానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు. కట్టే, కొట్టే, తెచ్చే అనేది మీ కుటుంబానికి వర్తిస్తుందంటూ కేటీఆర్‌కు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మీరు వంచించ లేదా? అని కేటిఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమకారుడి అవతారం ఎత్తి, పిట్ట కథలు కట్టి, సీఎం పదవిని అధికారాన్ని చేపట్టి.. రాష్ట్రాన్ని అప్పుల చేసి మీ కుటుంబానికి సంపద తెచ్చారని విమర్శించారు. హైడ్రా చేస్తున్న పనుల పట్ల హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాలాలను కబ్జాలు చేసి ఇళ్ళు నిర్మించారని.. దాంతో వానాకాలం వస్తే ఇళ్లనీ మునిగి ప్రజలకు ఆస్తి నష్టం వాటిల్ల లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలనీలు, పార్కులను కబ్జాలు చేసి దండుపాళ్యం ముఠాలా దోచుకున్నారని మండిపడ్డారు. మీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని హెచ్చరించారు. ప్రజల కోసం హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇళ్ళు ప్రజలకు ఇచ్చారా..? అని కేటీఆర్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం అంటే నగదు ఇవ్వడం కాదని.. మహిళలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ద్వారా కోటి మంది మహిళలు కోటీశ్వరులు అవుతారని కేటీఆర్‌కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

# మాగంటి సునీత గోపీనాథ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వేణు, వారి టీం





**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**
షైక్ పేట్ డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు శుక్రవారం వారి టీంతో యూసఫ్ గూడా డివిజన్ గణపతి కాంప్లెక్స్ సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వెళ్లి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత పుట్టినరోజు సందర్భంగా మాగంటి సునీత గోపీనాథ్ కి శాలువాతో ఘనంగా సన్మానించి,, పచ్చదనానికి మారుపేరైన పూల మొక్కను ఇచ్చి, వారు తెచ్చిన ప్రత్యేక కేక్‌ని ఆమె చేత కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ మాగంటి సునీత గోపీనాథ్ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాము అని అన్నారు. శుక్రవారం షేక్పేట్ ఆలయంలో ఉదయం ఆమె పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపామని అన్నారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి అని అన్నారు ఈ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కార్తీక్, నితీష్,శేఖర్, రాప్రాజ్, భార్గవి, ధనలక్ష్మి పాల్గొన్నారు అని వేణు తెలిపారు.

### హనుమాన్ టెంపుల్‌లో అన్న ప్రసాద కార్యక్రమంలో

# పాల్గొన్న శ్రావణ్ యాదవ్‌తో పాటు ఆది యాదవ్

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**
తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ లో గత నెల( నవంబర్ 2025) 24వ తారీఖున ఆలయ కమిటీ చే ప్రారంభమైన అయ్యప్ప స్వామి భక్తుల కోసం జరిపే అన్న ప్రసాద కార్యక్రమం 33 మూడో రోజు అయిన శుక్రవారం (26/12/2025) శావంగాల గోత్రం బొల్ల బోయిన కార్తీక్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కమిటీ సభ్యుల సమక్షంలో కార్తిక్ యాదవ్ తల్లి అయిన సుశీల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తుల మధ్య ఘనంగా జరిగింది. ఈ అయ్యప్ప స్వామి అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుటుంబ సభ్యులు, భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి బొల్ల బోయిన శ్రావణ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి అయ్యప్ప స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు . రావణ్ యాదవ్ తో పాటు మనసున్న మంచి మనిషి ఆది యాదవ్ ఈ అన్న ప్రసాద్ కార్యక్రమంలో



పాల్గొని అయ్యప్ప స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా కార్తీక్ తల్లి సుశీల మాట్లాడుతూ మావారుకీ. శే.రవికుమార్ మా నుండి దూరమైన వారిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మా పెద్ద కుమారుడు కార్తిక్ యాదవ్ (ప్రస్తుతం విదేశాల్లో ఉన్న)పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కార్తిక్ యాదవ్ సతీమణి హారిక సహకారం ఉందని అన్నారు కమిటీ సభ్యులు మాకు చాలా బాగా సహకరించారు అని అన్నారు. విదేశాల్లో ఉన్న నా చిన్న కుమారుడు జయత్రిక్ యాదవ్ సూచనతో నా కోడలు శ్రావ్య, నా మనవడు రిత్వక్, యాదవ్ అందరి ఆలోచనతో ఈ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించామని సుశీల తెలిపారు. అయ్యప్ప అన్నప్రసాద కార్యక్రమానికి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరై అయ్యప్ప స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్తిక్ యాదవ్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కమిటీ సభ్యులు ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రావణ్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అన్న ప్రసాద్ కార్యక్రమం నిర్వహించిన సుశీల తో పాటు వారి కుటుంబ సభ్యులకు కమిటీ వారు శాలువాతో ఘనంగా సన్మానించి అయ్యప్ప స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ చైర్మన్, వారి కుటుంబ సభ్యులు అయిన కీ, శే. బొల్ల బోయిన విజయకుమార్ యాదవ్ ని ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో గుర్తు చేసుకున్నారు సుశీల.

### ఘనంగా అయ్యప్ప స్వామి దేవస్థానం

## 34వ వార్షిక మండల పూజా మహోత్సవాలు..

ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన వద్దేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులు...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
కూకట్పల్లి వివేకానందనగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 34వ వార్షిక మండల పూజా మహోత్సవాలు శుక్రవారం మంగళ వాయిద్యాల మహానాదంతో, వేదోచ్ఛారణల మధ్య ఆలయంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా గోపూజ, భూతబలి,



యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, శైవశుద్ధి మహా పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, ప్రాశణ, దీక్ష కంకణధారణ, అఖండ దీపారాధన, అస్త్రరాజార్చన, సూర్య నమస్కారాలు, చతుర్వేద పారాయణం, నీరాజనాలు, మంత్రపుష్పాలతో నిర్వహించిన పూజలు ఆలయ ప్రాంగణాన్ని దివ్య ఆధ్యాత్మిక కాంతులతో నింపాయి. ఈ మహోత్సవాలను ఆలయ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతుల నేతృత్వంలో భక్తి, నియమం, సంప్రదాయ పరిరక్షణతో అతి ఘనంగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి రాజేశ్వరరావు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30, 31 తేదీలలో జరిగే ఏనుగు అంబారీపై అయ్యప్ప స్వామి ఊరేగింపుతో పాటు 18 కళాశాల మహా పడిపూజ మహోత్సవంలో భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

### దివంగత నేత వంగవీటి మోహనరంగా

## పేద ప్రజానీకానికి చేసిన సేవలు మరువలేనివి...

– టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
దివంగత నేత వంగవీటి రంగా పేద ప్రజానీకానికి పలు రకాల సేవలు అందించారని ఆయన సేవలు ఎన్నటికీ మరువరని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. మోహనరంగా వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద



ప్రజలకు సేవ చేస్తూ అండగా ఉండే రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మన పార్టీ నాయకులు ముందుకు సాగాలని రమేష్ పిలుపునిచ్చారు. రంగా ఒక కులానికో వర్గానికో మాత్రమే నాయకుడిగా తాను భావించడం లేదన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్ ,గొట్టుముక్కల వెంకటేశ్వరరావు ,బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కరుణాకర్ నాయుడు, గంధం రాజు, రాఘవేంద్ర, ఎల్ రాజా, తూము సంతోష్, ఫణి కుమార్, అక్బర్, భాస్కర్, అప్పారావు, భరత్, రంగమోహన్, పృధ్వి, రజిత, రేష్మ ,సుజాత,రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత కామినేని శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, జగదీశ్వర్ గౌడ్లు...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
కూకట్పల్లి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కామినేని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శుక్రవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హేమ దుర్గా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షుడు




కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శ్రీనివాస్ కు పూలబొకే ఇచ్చి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందు ఉండాలని వారు సూచించారు . ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, కొఠారి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### చిరంజీవికి ఆశీస్సులు అందజేసి

## ఆశీర్వదించిన వద్దేపల్లి గురుస్వామి

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
కూకట్పల్లి ప్రాంతానికి చెందిన నతషా,గ్రీష్మంత్ దంపతులకు పుత్రుడు జన్మించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు గురు స్వామిని మర్యాద పూర్వకంగా అయ్యప్ప స్వామి ఆలయంలో కలిసి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచి, రాజేశ్వరరావు ఆశీస్సులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు గ్రీష్మంత్ దంపతులను హృదయపూర్వకంగా అభినందించి, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేస్తూ ఈ సందర్భంగా చిరంజీవిని ఆశీర్వదించారు.



### ఘనంగా ప్రభుత్వ సలహాదారులు

## వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు...

– సలహాల ద్వారా ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలి...
– టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**



ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి సలహాలు ఇచ్చి ప్రజల్లో ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలని టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి పూలబొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. నిత్యం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, సీఎం రేవంత్ రెడ్డికి పాలన లో మంచి సలహాలు ఇచ్చి ప్రజల్లో ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపాతి రెడ్డి, ఫ్లోర్ లీడర్ ద్వారపల్లి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డం రమణారెడ్డి పుట్టినరోజు వేడుకలు

– శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలిపిన వద్దేపల్లి...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
కూకట్ పల్లి డివిజన్ బూత్ నెంబర్–3 అధ్యక్షులు గడ్డం రమణారెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారంఘనంగా జరిగాయి. తన జన్మదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర రావుని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో రమణారెడ్డి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రాజేశ్వరరావు



రమణారెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, విజయ, క్రాంతి ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### దివంగత నేత వంగవీటి మోహన రంగా

## చేసిన సేవలు చిరస్మరణీయం...

– కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
స్వర్గీయ వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వంగవీటి మోహన రంగా పేద ప్రజానీకానికి



చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, మూసపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్, పులి మురళి, బొట్టు విష్ణు, పాతూరి గోపి, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్, మోటేపల్లి భరత్, వలవల నాయుడు, భవాని, తులసి రెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజపేయి జయంతి ఉత్సవాలు

**ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :**
కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ విజయదుర్గా టిఫిన్ సెంటర్ జంక్షన్ వద్దా భాజపా డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి అసెంబ్లీబినిజామాబాద్ జిల్లా బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, గౌరవ అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యరావు హాజరై వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు ఉచితంగా స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి మాధవరం కాంతారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది, ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్యారావు, శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, భగవంత్ రెడ్డి, సంతోష్, సోమశేఖర్ రెడ్డి, వినోద్, తోట రమేష్, ఆకుల రాము, రవి కుమార్, కర్ర వేణు గోపాల్, కోటేశ్వరరావు, అర్జున్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని

## ఆహ్వానించిన కార్పొరేటర్ విజయ రెడ్డి..

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**




కార్మిక నేత, మాజీ ఎమ్మెల్యే పి. జనార్దన్ రెడ్డి(పిజెఆర్) 2007వ సంవత్సరం డిసెంబర్ 28వ తారీఖున ప్రజల మధ్య మరణించారు. ప్రతి సంవత్సరం వారిని స్మరించుకుంటు, తెలంగాణ ప్రజల కోసం ఆయన పోషించిన పాత్రను గుర్తు చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులచే అభిమానుల మధ్య ఘన నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా తేదీ 28/12/2025 న ఖైరతాబాద్ చౌరస్తాలో జరిగే మాజీ సి.ఎల్.పి. నాయకులు కీ.శే. పి జనార్దన్ రెడ్డి 18వ వర్ధంతి కార్యక్ర మంలో పాల్గొనాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని ఆహ్వానించారు కీ.శే. పిజెఆర్ కుమార్తె పి. విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం, కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్).

## పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించిన నవీన్ పోగుల..

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**
తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బి..ఆర్. ఎస్. పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మాగంటి సునీత గోపీనాథ్ జన్మదినం(26/12/2025) సందర్భంగా బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు, సోషల్ వర్కర్, యూత్‌లో మంచి పేరున్న నవీన్ పటేల్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ నవీన్ పటేల్ మాట్లాడుతూ మాగంటి సునీత గోపీనాథ్ జన్మదినం సందర్భంగా పేద ప్రజలకు, చిన్నారులకు అన్నదానం చేశానని తెలిపారు.



### పుట్టినరోజు వేడుకలను

## ఘనంగా జరిపిన కె.కవిత, వారి టీం

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



తెలంగాణ రాష్ట్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలోని గణపతి కాంప్లెక్స్ వద్ద ఉన్న బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కీ. శే., మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు సోనా భాయ్ ఆలయ మాజీ అధ్యక్షురాలు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కె.కవిత తో పాటు వారి టీం సభ్యులు.మాగంటి సునీత గోపీనాథ్ కి శాలువాతో ఘనంగా సన్మానించి వారు తెచ్చిన ప్రత్యేక కేకు ఆమెచేత కట్ చేయించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు కె. కవిత పారి టీం సభ్యులు. ఈ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్నవారు అప్పు ఖాన్ ( బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు) భార్గవి (మాజీ జనరల్ సెక్రెటరీ,), శిరీష, అంబిక, రుకీయ, సూర్య కుమారి, పూజ, రేనుక, జ్యోతి,లక్ష్మి, మధు, అభిలాష్,మారుతి, సోను, నాగరాజు, చిన్న పాల్గొన్నారు.



## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలసి వారికి శాలువాతో ఘనంగా సన్మానించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్. ఈ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో వి. నవీన్ యాదవ్ వెంట రహమత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి ఉన్నారు.



## క్రిస్మస్ సందేశాన్ని అందించిన పాస్టర్ కె. రవికుమార్

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



ఖైరతాబాద్ నియోజకవర్గం ఫిలింనగర్‌లో ఉన్న బాప్టిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని రెవ. పాస్టర్ కె. రవికుమార్ నిర్వహించి ఈ కార్యక్రమానికి వచ్చిన క్రైస్తవ సోదరి, సోదరులకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు రవికుమార్ అందించిన సందేశంలో సర్వమానవాలిని పాపమునుండి విడిపించుట కొరకు, మరణ భయం తొలగించుట కొరకు ప్రపంచానికి రక్షణ అందించుట కొరకు క్రీస్తు ఈ లోకమునకు వచ్చారు అని చెప్పారు., అందరూ శాంతి సమాధానం, ప్రేమ, కరుణ, దయ కలిగివుండి సంతోషం కలిగి జీవించాలని, ప్రభువు చూపిన మార్గంలో నడవాలి అని క్రిస్మస్ సందేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జేమ్స్, సాల్మన్, కరుణాకర్,శామ్యూల్, చంటి,,శ్రీనివాస్, శంకర్, దొరబాబు అందరూ కలిసి సంఘ కాపరి రవికుమార్ తో క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### పుట్టినరోజు వేడుకలను

## ఘనంగా నిర్వహించిన అబ్దుల్ గని, వారి టీం

**ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :**



రహమత్ నగర్ డివిజన్(జూబ్లీహిల్స్ నియోజకవర్గం) హెచ్ఎఫ్ నగర్ బస్తి అధ్యక్షుడు అబ్దుల్ గని శుక్రవారం వారి టీం తో యూసఫ్ గూడా డివిజన్ గణపతి కాంప్లెక్స్ సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వెళ్లి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కాంటెస్ట్ డ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత పుట్టినరోజు సందర్భంగా మాగంటి సునీత గోపీనాథ్ కి శాలువాతో ఘనంగా సన్మానించి వారు తెచ్చిన ప్రత్యేక కేక్ ని ఆమె చేత కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో అబ్దుల్ గనితోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రేజీ టాక్‌తో సాగుతున్న కొత్త సినిమాలు

## క్రిస్మస్‌కు విడుదలైన చిన్ని సినిమాల దూకుడు

క్రిస్మస్ పండుగ సందర్భంగా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద చిన్న చిత్రాల సందడి నెలకొంది. విభిన్న కథాంశాలతో వచ్చిన ఈ సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయవంత అయ్యాయి. అయితే ఈ చిత్రాల తొలిరోజు వసూళ్ల వివరాలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో శ్రీకాంత్ తనయుడు రోషన్ నటించిన ఛాంపియన్ కలెక్షన్లలో అగ్ర స్థానంలో ఉండగా.. ఆది శంబాల, ఈషా, దండోరా చిత్రాలు తర్వాతి స్థానంలో నిలిచాయి. శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా, ప్రదీప్ అద్వైతం దర్శకత్వంలో వచ్చిన పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'ఛాంపియన్'. ఫుట్‌బాల్ క్రీడ నేపథ్యంలో సాగే ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. రోషన్ నటనకు మంచి మార్కులు పడటంతో, తొలిరోజే ప్రపంచ వ్యాప్తంగా రూ. 4.5 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి రోషన్ కెరీర్‌లోనే బెస్ట్ ఓపెనింగ్స్‌గా నిలిచింది. ఎంతో కాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆది సాయికుమార్ 'శంబాల'తో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చారు. యుగంధర్ ముని దర్శకత్వంలో వచ్చిన ఈ సూపర్ నాచురల్ థ్రిల్లర్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తోంది. సైన్స్ మరియు దైవత్వం మధ్య సాగే ఈ చిత్రం మొదటి రోజు రూ. 3.3




కోట్ల వసూళ్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద నిలకడగా కొనసాగుతోంది. హెబ్బా పటేల్, అరుణ్ ఆదిత్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ థ్రిల్లర్ 'ఈషా'. బన్నీ వాస్, వంశీ నందిపాటి సమర్పణలో వచ్చిన ఈ సినిమా ముఖ్యంగా క్లైమాక్స్ ట్విస్ట్‌లతో ఆడియన్స్‌ను భయపెట్టిస్తోంది. క్రేజీ ప్రమోషన్స్ కారణంగా ఈ చిత్రం తొలిరోజు రూ. 2.18 కోట్ల వసూళ్లను తన ఖాతాలో వేసుకుంది.నటుడు శివాజీ ప్రధాన పాత్రలో, గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'దండోరా'. విడుదలకు ముందు వివాదాలు చుట్టుముట్టినా, విడుదలయ్యాక సినిమాలోని కంటెంట్ బాగుండటంతో పాజిటివ్ టాక్ వస్తోంది. ఈ చిత్రం మొదటి రోజు సుమారు రూ. 1.50 కోట్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. ఇక క్రిస్మస్ సెలవులకు తోడు న్యూ ఇయర్ హాలిడేస్ కూడా దగ్గర పడుతుండటంతో, ఈ చిత్రాల వసూళ్లు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

Mana Cinemalu

## కలెక్షన్లలోనూ ఛాంపియన్




యంగ్ హీరో రోషన్ నటించిన తాజా చిత్రం 'ఛాంపియన్' థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా 25న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' కలెక్షన్స్ భారీగా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా 'ఛాంపియన్'కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద 'ఛాంపియన్' సినిమా రోషన్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది.

## నిరాశపర్చిన మోహన్ లాల్ వృషభ




భాషల హద్దులు దాటి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న అరుదైన నటుల్లో మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ఒకరు. సహజమైన నటన, సింపుల్ బాడీ లాంగ్వేజ్, పాత్రలో పూర్తిగా లీనమయ్యే తీరు ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లోనూ మోహన్‌లాల్‌కు విశేషమైన అభిమాన వర్గం ఉంది. ఆయన సినిమా అంటే తప్పకుండా కంటెంట్ ఉంటుందనే నమ్మకం ప్రేక్షకుల్లో బలంగా ఉండటంతో, ఆయన నుంచి వచ్చే ప్రతి చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఈ నేపథ్యంలో క్రిస్మస్ కానుకగా విడుదలైన మోహన్‌లాల్ తాజా చిత్రం 'వృషభ' పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా విడుదలకు ముందు విడుదలైన టీజర్, ట్రైలర్‌లకు మంచి స్పందన లభించడంతో పాటు, మోహన్‌లాల్‌ను పవర్‌ఫుల్ పాత్రలో చూపిస్తున్నారన్న ప్రచారం సినిమాపై హైప్‌ను పెంచింది. నందకిషోర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రాగిణి ద్వివేది కీలక పాత్రలో నటించగా, సమర్జిత్ లంకేష్, నయన్ సారిక మరో జంటగా కనిపించారు. అజయ్, వినయ్ వర్మ, భద్రం తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. డిసెంబర్ 25న మలయాళం, తెలుగులో ఒకేసారి ఈ సినిమాను విడుదల చేశారు.అయితే థియేటర్లలో అడుగుపెట్టిన తర్వాత 'వృషభ' పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాకపోవడంతో పాటు, తొలి రోజు వసూళ్లు ట్రేడ్ వర్గాలను షాక్‌కు గురి చేశాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'వృషభ' మొదటి రోజు నెట్ కలెక్షన్లు కేవలం రూ.70 లక్షలకే పరిమితమయ్యాయి. ఇది మోహన్‌లాల్ కెరీర్‌లోనే అత్యల్ప ఓపెనింగ్స్‌లో ఒకటిగా నిలవడం గమనార్హం. మొదటి రోజు నుంచే సినిమాపై నెగటివ్ టాక్ రావడం వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపింది. కథ, కథనంలో బలహీనతలు ఉన్నాయన్న అభిప్రాయం ప్రేక్షకుల నుంచి వ్యక్తమవుతుండటంతో, వీకెండ్‌లో సినిమా పుంజుకుంటుందా అనే సందేహాలు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. స్టార్ పవర్ మాత్రమే సరిపోదని, కంటెంట్ బలంగా లేకపోతే ప్రేక్షకులు ఆదరించరన్న వాస్తవాన్ని 'వృషభ' మరోసారి రుజువు చేసిందని చెప్పవచ్చు.

## దండోరాను ఆదరించండి ప్రేక్షకులకు నటుడు శివాజీ వినతి



దండోరా'ను ఆదరించిన ప్రేక్షకులకు చిత్రబృందం ధన్యవాదాలు తెలిపింది. థియేటర్‌లో ఆడియన్స్ స్పందన చూస్తుంటే గూస్‌బంప్స్ వచ్చాయని దర్శకుడు మురళీకాంత్ అన్నారు. పల్లె కథగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'దండోరా' పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా నటుడు శివాజీ మాట్లాడుతూ.. 'కొన్ని తరాలకు ఒకసారి ఇలాంటి సినిమా వస్తుంది. రెండురోజుల ముందు ప్రీమియర్స్ పడినట్లైతే కలెక్షన్లు వేరేలా ఉండేవి. సెన్సార్ వల్ల విడుదల ఆలస్యమైంది. 'దండోరా' గురించి 2026 మొత్తం కూడా మాట్లాడు కుంటారు. విదేశాల్లో కూడా మంచి ఆదరణ లభిస్తోంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నన్ని రోజులు నేను నిద్రపోయింది కేవలం రెండు గంటలే. ఎందుకంటే ముఖం ఉబ్బుగా ఉండాలని నిద్ర మానుకున్నాను. సినిమా మొత్తం నిద్రముఖంలానే ఉంటుంది. నా పాత్రకు నేను అలా కనిపించకపోతే డైరెక్టర్ దెబ్బతింటాడు. నిద్రమానుకోమని డైరెక్టర్ నాకు చెప్పలేదు.. కానీ, నేనే అలా చేశా. సినిమా కోసం ప్రతి ఆర్టిస్టూ ప్రాణం పెడతారు. అలా చేసిన సినిమానే 'దండోరా'. దయచేసి నా వ్యక్తిగత విషయాల వైపు వెళ్లకండి. నేను వాటి గురించి విడిగా చూసుకుంటాను. వాటివైపు వెళ్లకుండా ఈ సినిమాను ప్రమోట్ చేయండి. లేదంటే ఆ నింద నేను మోయాల్సి వస్తుంది. ఈ సినిమా గురించి మాత్రమే మాట్లాడండి. కావాలంటే నేను థియేటర్‌కు వస్తాను. ఏం మాట్లాడాలన్నా నేను థియేటర్‌లో మాట్లాడతాను. మంచి సినిమాను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆర్టిస్టుకు ఉంటుంది' అని అన్నారు. నేను మూడేళ్లుగా 'దండోరా' కోసం కష్టపడ్డాను. ఆ శ్రమకు తగిన ఫలితం స్క్రీన్‌పై కనిపించింది. డిసెంబర్ 25న చాలా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. కథపై మాకున్న నమ్మకంతోనే పోటీకి భయపడకుండా విడుదల చేశాం. ఇది మూడున్నరేళ్ల కష్టం. ఈవెంట్‌లలో రెండుమూడు మాటలు దొర్లితే వాటి ఆధారంగా సినిమాను జడ్జ్ చేయకండి' అని దర్శకుడు మురళీకాంత్ కోరారు. థియేటర్‌కు వచ్చి సినిమా చూసి అభిప్రాయాన్ని తెలపాలన్నారు.


## నెట్‌ఫ్లిక్స్‌లో వస్తోన్న మళయాళ మూవీ ఎకో




మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చే థ్రిల్లర్ సినిమాలకు తెలుగు ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు సినిమాలు ఓటీటీ వేదికగా వచ్చి అలరించాయి. అయితే గతేడాది 'కిష్కింధ కాండం' సినిమాతో అందరినీ ఆశ్చర్యపరిచిన దర్శకుడు దిన్జిత్ అయ్యతన్ నుంచి వచ్చిన మరో అద్భుత దృశ్యకావ్యం ఎకో. అలపుజా జింఖానా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు సందీప్ ప్రదీప్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించగా.. వినీత్, నరైన్ కీలక పాత్రల్లో మెరిశారు. నవంబర్ 21న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. న్యూ ఇయర్ కానుకగా డిసెంబర్ 31 నుంచి ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ మరియు కర్ణాటక సరిహద్దులోని కాట్టుకున్ను అనే అటవీ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. అడవిలోని రహస్యాలు, మనుషులు మరియు వన్యప్రాణుల మధ్య ఉండే సున్నితమైన, అంతుచిక్కని బంధం చుట్టూ దర్శకుడు ఈ మిస్టరీని తెరకెక్కించాడు.

## దురంధర్ కలెక్షన్ల దూకుడు

## వెయ్యికోట్ల క్లబ్‌లో చేరిన మూవీ




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది.'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.